ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM




: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
15-07-2025, మంగళవారం

## రేపు ఏపీ, తెలంగాణ సీఎంల భేటీ

**ఆంధ్రప్రదేశ్‌లో, జూలై15** ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రేపు (జులై 16) ఢిల్లీ లో సమావేశం కానున్నారు. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ భేటీ మధ్యాహ్నం 2:30 గంటలకు శ్రమశక్తి భవన్‌లో ప్రారంభం కానుంది. ఈ సమావేశంలో గోదావరిబనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై ప్రధానంగా చర్చ జరుగనుంది. జలశక్తి శాఖ, రెండు రాష్ట్రాల సీఎంలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను అన్ని పాయింట్లు సమర్పించాలని ఇప్పటికే ఆదేశించింది. అలాగే ఇతర ప్రాజెక్టుల అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఈ సమావేశం ఏపీ పునర్విభజన చట్టం కింద అపెక్స్ కౌన్సిల్ భేటీగా పరిగణించబడుతుందా? అనే విషయంపై స్పష్టత లేదు. చట్టం ప్రకారం అపెక్స్ కౌన్సిల్‌లో జలశక్తి మంత్రి చైర్మన్‌గా, సీఎంలు సభ్యులుగా పాల్గొనాలి. కానీ ఇది సాధారణ సమావేశంగా అనిపిస్తోంది. గోదావరి నీటి వినియోగం అవసరం: చంద్ర బాబు ప్రతి సంవత్సరం గోదావరిలో 2,000 టీఎంసీలకు పైగా నీరు సము ద్రంలో కలుస్తోంది. ఈ నీటిని వినియోగించుకోవాలంటే ప్రాజెక్టుల నిర్మాణం తప్పదని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ ఈ జలాలను వినియో గించినా తమకు అభ్యంతరం లేదని, చర్చల ద్వారా వివాదాలు పరిష్కరిం చుకోవచ్చని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం బనకచర్ల ప్రాజె క్టుపై గట్టిగా అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి తమ అభిప్రాయాలను తెలియజేశారు. పర్యావరణ అనుమతులు ఇవ్వొద్దని, కేంద్ర జలసంఘం నో చెప్పాలని లేఖలు కూడా అందించారు. విజయవాడకు కేఆర్ఎంబీ తరలింపు చర్చలోకి ఈ సమావేశంలో మరో కీలక అంశం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. అదే కృష్ణా నదీ యాజమాన్య బోర్డును హైద రాబాద్ నుంచి విజయవాడకు తరలించే అంశం. ఈ అంశంపై కూడా స్పష్టత రావొచ్చని భావిస్తున్నారు. ఈ సమావేశం రెండు రాష్ట్రాల నీటి వివాదాల్లో నిర్ణయాత్మక మలుపుగా మారొచ్చు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో అన్న ఆసక్తి తెలుగురాష్ట్రాల్లో నెలకొంది.



## తెలంగాణ లో ఎంపీటీసీ స్థానాలు ఎన్నంటే?



**తెలంగాణ రాష్ట్రంలోని, జూలై15** తెలంగాణ రాష్ట్రంలో ఎంపీటీసీ స్థానాల సంఖ్యలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఇప్పటివరకు 5,817గా ఉన్న ఎంపీటీసీ స్థానాలు ఇప్పుడు 5,773కి తగ్గించబడ్డాయి. 71 గ్రామపంచాయతీలను మున్సిపాలిటీల్లో విలీనం చేయడమే ఈ తగ్గుదలకు ప్రధాన కారణంగా గుర్తిస్తున్నారు. ఇది రాష్ట్రంలో స్థానిక పాలనలో ఒక కీలక మార్పుగా భావించబడుతోంది. మున్సిపాలిటీల ఏర్పాటు వల్ల మరింత తగ్గుదల జిన్నారం, కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుతో ఎంపీటీసీ స్థానాలు మరింత తగ్గే అవకాశముంది. పలు గ్రామాలు పట్టణ పరిపాలన వ్యవస్థలోకి వస్తుండటంతో గ్రామీణ శాసన సంస్థల పరిధిలో ఉండే స్థానాలు స్వయంగా తగ్గిపోతున్నాయి. ఇది రాజకీయ పరంగా గణనీయమైన ప్రభావం చూపే అవకాశముంది. స్థానిక పాలనలో సమీకరణలు మారుతాయని నిపుణులు భావిస్తున్నారు. గ్రామ పంచాయతీలు, వార్డుల వివరాలు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీల సంఖ్య 12,760గా ఉండగా, వార్డుల సంఖ్య 1,12,500కి చేరినట్లు తెలుస్తోంది. మండల పరిషత్ ప్రెసిడెంట్ (ఎంపీపీ)లు మరియు జిల్లా పరిషత్ టెరిటోరియల్ కన్సిట్యూయెన్సీ (జెడ్పీ టీసీ)ల సంఖ్య 566గా ఉంది.

## 11 స్టేషన్లలో పునరాభివృద్ధి పనుల పురోగతిపై సంతృప్తి



**హైదరాబాద్ (తార్నాక), జూలై15 :** రైలు కార్యకలాపాల భద్రతపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ భద్రతపై సోమవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. అదేవిధంగా మధ్య రైల్వేలో చేపట్టిన స్టేషన్ పునరాభివృద్ధి పనుల పురోగతిపై కూడా సమీక్షించారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్ అన్ని ప్రధాన విభాగాధి పతులతో పాటు పాల్గొన్నారు. సికిందరాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్, గుంటూరు మరియు నాందేడ్ వంటి ఆరు డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు (డిఆర్ఎంలు) విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా జోన్లోని 119 స్టేషన్లలో సుమారు రూ.6744 కోట్లతో చేపట్టిన పునరాభివృద్ధి పనుల స్థితిగతులపై సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సమీక్ష నిర్వహించారు. వీటిలో బేగంపేట, వరంగల్ కరీంనగర్ అనే 3. స్టేషన్లలో పనులు పూర్తయ్యాయి ఇటీవల ప్రధానమంత్రిచే ప్రారంభించ బడ్డాయి. పని ప్రదేశాలలో సరైన భద్రతా జాగ్రత్తలు ప్రధాన కార్యాలయం ఆరు డివిజన్ల సంబంధిత అధికారులు పునరాభివృద్ధి కోసం గుర్తించిన స్టేష న్లపై వాటి డివిజన్, ప్రాజెక్ట్ ఖర్చు, పూర్తి చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్న తేదీ, పని యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన వివరణాత్మక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జోన్ వ్యాప్తంగా 11 స్టేషన్లలో ప్రధానంగా చేపట్టిన పునరాభివృద్ధి పనుల పురోగతి స్థితిపై జీఎం ప్రశంసించారు. ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి పనుల వేగంతో కొనసాగించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అన్ని భద్రతా మార్గదర్శకాలను పాటించాలని మరియు పనుల నాణ్యతను తప్పకుండా నిర్ధారించాలని కూడా ఆయన అధికారులకు సూచించారు. ప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పని ప్రదేశాలలో సరైన భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. సమావేశంలో జోన్ అంతటా లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద అనుసరిస్తున్న భద్రతా జాగ్రత్తలను సంజయ్ కుమార్ సమీక్షించారు. క్రమం తప్పకుండా తనిఖీలు గుర్తించబడిన ప్రమాదలకు అవకాశం గల లెవెల్ క్రాసింగ్ గేట్లపై ఆయన ప్రత్యేక దృష్టి సారించాలని క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, సిబ్బందికి కౌన్సిల్ ఇవ్వాలని, అన్ని భద్రతా విధానాలను ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ట్రాక్ల భద్రత, పరికరాల లభ్యత మొదలైన వాటికి సంబంధించి జోన్ చేపట్టిన వివిధ భద్రతా డ్రైవ్ల స్థితిని కూడా జనరల్ మేనేజర్ సమీక్షించారు. అగ్నిమాపక భద్రతా చర్యలు, ట్రాక్ భద్రత, విద్యుత్ మరియు సిగ్నలింగ్, మెకానికల్ వస్తువులు, వర్షాకాలంలో పాటించవలసిన జాగ్రత్తలపై జీఎం సుచనలు చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు అడ్డగుట్ట సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజీమ్ కుమార్ శ్రీ వాత్సవ రైల్వే ఇంజనీర్లకు, కాంట్రాక్టర్లకు సూచించారు. కౌంటర్లు, పార్కింగ్, సర్క్యులేటింగ్ ఏరియాల్లో దేవడుతున్న అభివృద్ధి చర్యలపై అధికారులు, ఇంజనీర్లతో చర్చించారు. రైల్వే స్టేషన్ పున నిర్మాణ ప్రణాళికలు, పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిఎంకు వివరించారు. అదే విధంగా ప్లాట్ ఫార మ్ 1 నుంచి, ప్లాట్ నెం 10 వరకు ఇరువైపుల జరుగు తున్న అభివృద్ధి పనులను ఆయన పర్యవేక్షించారు.

## నాలుగు విమానాశ్రయాల అభివృద్ధికి వెయ్యి కోట్ల రుణం

**విజయవాడలో, జూలై15 :** రాష్ట్రంలో కొత్తగా నాలుగు విమానాశ్రయాల అభివృద్ధికి రూ.1000 కోట్లు రుణం తీసుకునేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్‌కు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది చేసింది. హడ్కో ద్వారా తీసుకోనున్న వెయ్యి కోట్ల రుణానికి ప్రభుత్వం హామీ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదిస్తూ ఆదేశాలిచ్చింది. కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, అమరావతి విమానాశ్రయాల అభివృద్ధి కోసం ఈ రుణాన్ని వినియోగించనున్నారు. భూసేకరణ, మౌలిక సదుపాయాల ఖర్చులు, వయబులిటీ గ్యాప్ ఫండ్, అత్యవసర వినియోగం కోసం రుణాన్ని వినియోగించుకోవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర మౌలిక సదుపాయాలు, పెట్టుబడి విభాగం కార్యదర్శి ఎన్.యువరాజ్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 7 విమానాశ్రయాలు ఉన్నాయి. విశాఖ, తిరుపతి, కడప, రాజమండ్రి, గన్నవరం విమానాశ్రయాలను ఎయిర్పోర్ట్ అథా రిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది. కర్నూల్ ఎయిర్పోర్టు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉండగా పుట్టపర్తిలో ప్రైవేటు ఎయిర్ స్ట్రిప్ ఉంది. వీటికితోడు భోగాపురంలో అంతర్జాతీయ విమా నాశ్రయం సిద్ధమవుతోంది. అయితే పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరో 7 కొత్త ఎయిర్ పోర్టులు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యించింది. అందులో భాగంగా కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జునసాగర్, తుని అన్నవరం, ఒంగోలులో నూతన ఎయిర్ పోర్టులను నిర్మించేలా ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ మేరకు ఎయిర్పోర్టుల విస్తరణ, నిర్మాణం, కొత్త విమానాశ్రాయాల కట్టడంపై ఇప్పటికే సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అందులో భాగంగా నేడు కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, అమ రావతి విమానాశ్రయాల అభివృద్ధి కోసం వెయ్యి కోట్ల రుణం తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ విమా నాశ్రయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్కు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఏపీలో రెండు గ్రీన్ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణానికి సర్కార్ సన్నాహాలు ప్రారంభించింది. వీటిలో ఒకటి రాజధాని అమరావతిలో కాగా, మరొకటి శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటు చేయాలని సంకల్పించింది. ఇందుకు సంబంధించి ప్రీఫీజిబిలిటీని పరిశీలించేందుకు సాంకేతిక, ఆర్థిక సాధ్యాసా ధ్యాల నివేదిక రూపొందించేందుకు కన్సల్టెంట్ల నియామకానికి ఆంధ్రప్రదేశ్ విమా నాశ్రయాల అభివృద్ధి సంస్థ టెండర్ల ప్రక్రియ సైతం పూర్తి చేసింది. అమరావతి అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు ఏ ప్రాంతం అనుకూలమో కూడా కన్సల్టెన్సీ సంస్థే సూచించాలని నిబంధనల్లో తెలిపింది. శ్రీకాకుళం జిల్లాలో విమానాశ్రయాన్ని ఈశాన్య దిశలో, నగరానికి 70 కిలోమీటర్ల దూరంలో, సముద్ర తీరానికి సమీపంలో నిర్మించనున్నట్లు ఏపీఏడీసీ వివరించింది. ఈ రెండు ఎయిర్పోర్టుల నిర్మాణం, నిర్వహణను ప్రభావితం చేసే సాంకేతిక, ఆర్థిక అంశాలను కన్సల్టెన్సీ సంస్థలు గుర్తించాలని పేర్కొంది.



## గుండె నిండుగా అమ్మల పండగ

**తెలంగాణ రాష్ట్రంలోని, జూలై15** ఆషాఢమాసం వచ్చిందంటే చాలు లష్కర్లో బోనాల కోలాహలం మొదలవుతుంది. పోతురాజుల నృత్యాలు, జోగినుల పూనకాలు, డప్పుచప్పుళ్లు, తొట్టెల ఊరేగింపు, ఫలహారం బండ్ల ఊరేగింపుతో లష్కర్ జాతర జనజాతరలా మారుతుంది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారు. ఆషాఢ బోనం అంటే భోజనం అని అర్థం. ఇది అమ్మవారికి సమర్పించే నైవేద్యం. మహిళలు వండిన అన్నంలో పాలు, బెల్లం వేసి వండుతారు. కొంతమంది మహిళలు అన్నంలో పసుపు వేసి వండుతారు. ఈ బోనాన్ని మట్టి లేదా ఇత్తడి/రాగి బిందెలకు పసుపు, కుంకుమ, సున్నంతో బొట్లు పెట్టి, వేప రెమ్మలతో అలంకరిస్తారు. దానిపైన ప్రమిద పెట్టి అందులో దీపం కూడా పెడతారు. పాలు, బెల్లం వేసి వండిన బోనంపైన ఒక చిన్న చెంబు పెట్టి అందులో పెరుగు, పాలు, బెల్లం వేసి వండిన బోనంపైన ఒక చిన్న చెంబు పెట్టి అందులో పెరుగు, బెల్లం వేస్తారు. పసుపు అన్నం బోనంకు పైన చెంబులో పచ్చిపులుపు, ఉల్లిపాయలు వేస్తారు. ఇలా తయారు చేసిన బోనాలను మహిళలు తమ తలపై పెట్టుకుని డప్పు చప్పుళ్లతో అమ్మవారి ఆలయానికి చేరుకుంటారు. తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తరువాత బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.



## భూమిపైకి వ్యోమగాముల తిరుగు ప్రయాణం

**భారత వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం 18 రోజుల సాహస యాత్రను ముగించి, జులై 14, 2025న తన తిరుగు ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆయనతో పాటు యాక్సియం4 మిషన్‌లోని మరో ముగ్గురు వ్యోమగాములు కమాండర్ పెగ్గీ విట్సన్, పోలాండ్‌కు చెందిన స్లావోజ్ ఉజ్నాన్స్కివిస్నివ్స్కి, మరియు హంగరీకి చెందిన టిబోర్ కపు స్పేస్ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌకలో భూమిపైకి బయలుదేరారు. ఈ మిషన్, ఆకాశ గంగగా పిలవబడుతుంది, ఇది భారతదేశ మానవ అంతరిక్ష యాత్రలో ఒక మైలురాయి. ఈ బృందం జులై 15, 2025 మధ్యాహ్నం 3:00 గంటలకు కాలిఫోర్నియా తీరంలోని పసిఫిక్ మహాసముద్రంలో స్ప్లాష్‌డౌన్ చేయనుంది.**

>> 2



## టిటిడిలో మరో అన్యమత అధికారి గుర్తింపు

**తిరుపతి, జూలై15 :** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరు పతి దేవస్థానంలో అన్యమతాన్ని ఆచరించే మరో అధికారి ఏకంగా తనకారుపైన



అన్యమత ప్రార్థ నల వాక్యాలు రాసుకోవడం, చేతిలో ఆ మత గ్రంథా న్ని పెట్టుకుని అందరూ మతాన్ని ఆచరించాలని బెది రించడం వెలుగుచూసింది. వారంరోజుల క్రిందట తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం లో మార్కెటింగ్ విభాగం వేలం విధులు నిర్వ హించే అసిస్టెంట్ కార్యనిర్వహణాధికారి(ఎఇఒ) రాజశేఖరబాబు అన్యమ తాన్ని ఆచరిస్తున్నాడని, ప్రార్థనలకు హాజరవుతు న్నాడనే సాక్ష్యాధారా లతో సస్పెండ్కు గురయ్యాడు. దేవస్థానంలో అన్యమతాన్ని ఆచరిస్తున్నారని తా జాగా టిటిడి ఇం జనీరింగ్ విభాగంలో క్వాలిటీ కం ట్రోల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న ఇలియాజర్ అన్యమతాన్ని ఆచరిస్తు న్నాడని ఆరోప ణలు వెల్లువెత్తాయి. ఆయన సోమ వారం కర్నూలు లోని టిటిడి కల్యాణమండపంలో జరుగుతన్న పనుల పర్య వేక్షణకు క్వాలిటీ కంట్రోల్. అధికారి గా వెళ్ళడంతో అతని తీరుపై అనుమానాలు వెల్లు వెత్తాయి. అంతేగాక ఆయన ప్ర యాణించిన కారుపై తాను అన్యమతస్థుడని, ఆ మతాన్ని ఆరాధించాలని చెప్పే ప్రచారం చేసుకునే స్టిక్కర్లు వేసుకోవడం సంచలనంగా మారింది. అంతేగాక ఆయన చేతిలో ఆ మతానికి చెందిన గ్రంధాన్ని ప ట్టుకుని మీరు దీన్ని చదవాలని చెప్పాడని ఆరో పణలు. ఎవరైనా ప్రశ్నిస్తే ఇది నా వ్యక్తిగతమని ఘాటుగా సమా ధానమిస్తాడని తెలిపారు.

>> 2

## భూమిపైకి వ్యోమగాముల తిరుగు ప్రయాణం

>> అంతరిక్షంలోకి వెళ్లిన రెండవ భారతీయుడు శుభాంశు శుక్లా, 1984లో రాకేష్ శర్మ తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన రెండవ భారతీయుడు మరియు సందర్శించిన మొదటి భారతీయుడు. జూన్ 25, 2025న నాసా యొక్క కెనడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్9 రాకెట్‌లో ఈ మిషన్ ప్రారంభమైంది. 28 గంటల ప్రయాణం తర్వాత, జూన్ 26న హార్మోనీ మాడ్యూల్‌కు డాక్ చేసింది. శుభాంశు ఏడు భారతదేశానికి చెందిన మైక్రోగ్రావిటీ ప్రయోగాలతో సహా 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలను నిర్వహించారు. ఈ ప్రయోగాలు బయోమెడికల్ సైన్స్, వ్యవసాయం, న్యూరోసైన్స్, మరియు అంతరిక్ష సాంకేతికతలలో పురోగతిని కలిగించాయి. తిరుగు ప్రయాణం కోసం.. డ్రాగన్ అంతరిక్ష నౌక జులై 14 సాయంత్రం 4:35 గంటలకు నుంచి విడిపోయింది. ఈ ప్రక్రియలో, వ్యోమగాములు లైఫ్ సపోర్ట్, ప్రొపల్షన్, మరియు కమ్యూనికేషన్ సిస్టమ్స్‌ను తనిఖీ చేసి, హ్యాచ్‌ను మూసివేసి, నౌకను ఒత్తిడిలో ఉంచారు. 22.5 గంటల ప్రయాణం తర్వాత, నౌక కాలిఫోర్నియా తీరంలో స్ప్లాష్‌డౌన్ చేస్తుంది. ల్యాండింగ్ తర్వాత, శుభాంశు మరియు ఇతర వ్యోమగాములు ఏడు రోజుల రీహాబిలిటేషన్ ప్రోగ్రామ్‌లో పాల్గొంటారు, ఇది భూమి యొక్క గురుత్వాకర్షణకు తిరిగి అలవాటు పడేందుకు సహాయపడుతుంది. సారే జహాన్ సే అచ్ఛా" జులై 13న జరిగిన వీడ్కోలు వేడుకలో, శుభాంశు భారతదేశాన్ని మహత్వాకాంక్షతో, నిర్భయంగా, ఆత్మవిశ్వాసంతో, మరియు గర్వంతో" కనిపిస్తోందని వర్ణించారు. ఆయన రాకేష్ శర్మ యొక్క ప్రసిద్ధ వ్యాఖ్య సారే జహాన్ సే అచ్ఛా"ని పునరుద్ఘాటించారు. ఈ మిషన్ భారతదేశ గగన్‌యాన్ కార్యక్రమానికి ముఖ్యమైన అడుగుగా నిలిచింది, ఇది 2027లో స్వదేశీ మానవ అంతరిక్ష యాత్రను లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మిషన్ కోసం సుమారు ..550 కోట్లు ఖర్చు చేసింది, ఇది భారతదేశ అంతరిక్ష పరిశోధన సామర్థ్యాలను మెరుగుపరచడానికి విలువైన అనుభవాన్ని అందించింది. శుభాంశు యొక్క ఈ యాత్ర భారత దేశంలోని యువతకు స్ఫూర్తినిచ్చింది. ఆయన లక్నోలోని సిటీ మాంటిస్సోరి స్కూల్‌లో చదువుకున్నారు మరియు 2006లో భారత వైమానిక దళంలో చేరారు. 2,000 గంటలకు పైగా ఫ్లైట్ అనుభవంతో, ఆయన సు30 మిగ్21, జాగ్వార్ వంటి విమానాలను నడిపారు. ఈ సాఫల్యం భారత దేశ అంతరిక్ష ఆకాంక్షలను ప్రపంచ వేదికపై చాటింది.

## టిటిడిలో మరో అన్యమత అధికారి గుర్తింపు

>> ఈ విష యంపై సోమ వారం మధ్యాహ్నం బిజెపి రాష్ట్ర అన్యమత అధికార ప్రతినిధి, తిరుపతి జిల్లా బి జెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, హిందూ సం ఘాలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తాయి. వెంటనే అన్య మత అధికారిని గుర్తింపు టిటిడి నుండి తప్పిం చాలని డిమాండ్ చేశారు. అ న్యమత స్థుల ను టిటిడి నుండి తరిమివేయాలని బలంగా వాద నలు వినిపి స్తున్నారు. అంతేగాక మాజీ చైర్మన్ భూమన కరు ణాకర్రెడ్డి అన్యమత స్థులకు పాడటం ఈ నిదర్శనాలపై ఏమంటారని ఎద్దేవా చేశారు. అన్య మతస్థులను వెంటనే టిటిడి నుండి తరిమి వేయాలని బిజెపి నేతలు డిమాండ్ చేస్తు న్నారు.


## న్యూయార్క్, న్యూజెర్సీలలో వరదల బీభత్సము

**అమెరికాలో, జూలై15** అమెరికాలో నిన్యూయార్క్, న్యూజెర్సీ నగరాలకు వరదలు ముంచెత్తాయి. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ వరదలకు అనేక ఇళ్లు నీట మునిగాయి. ప్రధాన రహదారులు నదులను తలపిస్తున్నాయి. సాధారణ జనజీవనం స్తంభించి పోయింది. రవాణా ఆ గిపోయింది. ఈ ప్రభావం విమానాల రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావం పడింది. భారీ వర్షాలు, ఆకస్మిక వరదల నేపథ్యంలో న్యూజెర్సీ గవర్నర్ ఫిల్ మర్ఫీ రాష్ట్రంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, అధిక వర్షపాతం కారణంగా అత్యవసర పరిస్థితి ప్రకటిస్తున్నట్లు తెలిపారు. నివాసితులు ఇళ్లలోనే ఉండాలని, అనవసర ప్రయాణాలను పెట్టుకోవద్దని ప్రజలకు సూచించారు. విమానాలు ఆలస్యం మరోవైపు న్యూయార్క్ సిటీలోని మన్‌హటన్, బ్రూక్లిన్, క్వీన్స్, స్టేటెన్ ఐలాండ్ ప్రాంతాలకు నేషనల్ వెదర్ సర్వీస్ ఆకస్మిక వరద హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు న్యూయార్క్ సిటీ మెట్రో వ్య వస్థ తీవ్రంగా దెబ్బతింది. సబ్‌వేల్లోకి వరద పోటెత్తింది. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. దీంతో అనేకమంది నివాసితులు అంధకారంలో ఉండిపోయారు. పలు ప్రాంతాలను వరదలు చుటుముట్టడంతో వేలాది మంది నివాసితులు జలదిగ్బంధంలో చిక్కుకుపోయారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం చూపాయి. వరదలు, వర్షాల కారణంగా పలు విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి.



## ప్రాణాపాయ స్థితిలో గుండె జబ్బుల
## నియంత్రణకు ఎక్మో సాంకేతికత

**విజయవాడలో, జూలై15** : ప్రాణాపాయ సమయంలో గుండె జబ్బుల నియంత్రణకు ఎక్మో సాంకేతికత ఉపయోగ పడుతుందని విదేశాల నుంచి వచ్చిన కార్డియాలజిస్ట్ డాక్టర్ సునీల్ పూబోణి తెలిపారు. స్థానిక ఆరోగ్య విశ్వవిద్యాలయం నుంచి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని వైద్య కళాశాలలకు ఆన్లైన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ పూబోణి మాట్లాడుతూ ఎక్స్ ట్రా కార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సి జనేషన్ ఊపిరితిత్తులు లేదా గుండె విఫలమైనప్పుడు ఎక్మో అనేది ప్రాణాలను రక్షించే సాంకేతికత కలిగి ఉంటుందన్నారు. క్మో ప్రాణాలను రక్షించే సాంకేతికత సాధారణంగా, తీవ్రమైన న్యుమోనియా వంటి ఊపిరితిత్తుల సమస్యల తర్వాత, వెంటిలేటర్ చికిత్స విఫలమైనప్పుడు ఎక్మో అవసరం తలెత్తుతుంది. అదేవిధంగా, గుండెపోటు తర్వాత, కొన్ని సందర్భాల్లో గుండె చాలా బలహీనంగా ఉంటుంది. మరియు శరీరానికి తగినంత రక్త సరఫరాను అందించలేకపోవచ్చు. సాధారణ సాంప్రదాయ ఇంటెన్సివ్ కేర్ శారీరక విధులకు మద్దతు ఇవ్వలేని పరిస్థితులలో నిదిలీవీని ఉపయోగించవచ్చు. ఊపిరితిత్తులు లేదా గుండె కోలుకునే వరకు ఇది తాత్కాలిక ప్రక్రియ. పాశ్చాత్య ప్రపంచంలో, ఈ సాంకేతికత విస్తృతంగా ఉపయోగించబడుతోంది. భారతదేశంలో, కొన్ని కార్పొరేట్ ఆసుపత్రులు ఈ సాంకేతికతను ఉపయోగిస్తు న్నాయి. యూనిట్ను స్థాపించడానికి, తగినంత సౌకర్యాలు మరియు వైద్యులు, నర్సింగ్ మరియు అలైడ్ హెల్త్ సైన్స్ ప్రొఫెషనల్స్ కు శిక్షణ అవసరం ఎందుకంటే ఇది హార్ట్ లంగ్ బైపాస్ అయినప్పుడు రోగి ప్రాణాలు కాపాడడానికి ఎంతైనా అవసరమని అన్నారు. ప్రభుత్వ రంగంలో శిక్షణ సౌకర్యాలు మరియు ప్రాథమిక సౌకర్యాలను ఏర్పాటు చేయడం వలన ఖర్చులను గణనీయంగా తగ్గించడం సాధ్యమని మేము చర్చించామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు రన్ సమయంలో రోగికి కొత్త ఇన్ఫెక్షన్ వస్తే, వైఫల్యం చెందే అవకాశాలు పెరుగుతాయి. ఇన్ఫెక్షన్ లేకపోతే, మెరుగైన ఫలితం వచ్చే అవకాశాలు బాగుంటాయి. నిదిలీవీలో రోగులకు చికిత్స చేస్తున్నప్పుడు సమస్యలు తలెత్తుతాయి కనుక శిక్షణ పొందిన వైద్యులు ఈ సమస్యలను చక్కగా నిర్వహించగలరు. ఇన్ఫెక్షన్ లేకపోతే, మరణం ఖచ్చితంగా ఉన్నప్పుడు, శ్వాసకోశ కేసులలో మనుగడ అవకాశాలు దాదాపు 60 శాతం గుండె సంబంధిత కేసులలో 50 నిదిలీవీని ఏ వయసులోనైనా చేయవచ్చు. ఈ సమావేశం భారత ప్రభుత్వం మరియు అనుకూలత యొక్క అవకాశాన్ని మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మరియు స్వయంప్రతిపత్తి సంస్థలలో విస్తరణకు అవకాశాలున్నాయని .



## సిరియాలో కొనసాగుతున్న మారణహోమం

**సిరియాలోని, జూలై15** స్వెయిదా రాష్ట్రంలో స్థానిక మిలీషియాల మధ్య జరిగిన సాయుధ సంఘర్షణలో ఇద్దరు పిల్లలుసహా 30 మందికి పైగా మరణించారు. 100 మంది వరకూ గాయపడ్డారని అధికార వర్గాలు సోమవారం వెల్లడించాయి. మైనారిటీ షియా తెగకు చెందిన డ్రూజ్ మిలీషియాకు, సున్నీ బెద్విన్ తెగలకు మధ్య తొలుత సాయుధ ఘర్షణ ప్రారంభమైంది. ఈ ఘర్షణను అదుపు చేసేందుకు ప్రభుత్వ బలగాలు రంగంలోకి దిగడంతో వాటిపై ఇజ్రాయెల్ దాడికి పూనుకుంది. డ్రూజ్ మిలీషియాకు మద్దతుగా తాము సిరియా సైన్యానికి చెందిన ట్యాంకులపై దాడి చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం అధికారికంగా ప్రకటించింది. ఈ ఘర్షణలో మృతుల సంఖ్య 50కిపైనే ఉంటుందని బ్రిటన్‌కు చెందిన సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ సంస్థ పేర్కొంది. సాయుధ తిరుగుబాటు 2011లో అరబ్ స్ప్రింగ్" ప్రజాస్వామ్య ఉద్యమాలు మధ్యప్రాచ్యాన్ని చుట్టుముట్టాయి. సిరియాలో కూడా అప్పటి అధ్యక్షుడు బషర్ అల్‌అస్సాద్ నియంతృత్వ పాలన, కుటుంబ పాలన, అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలు శాంతియుతంగా నిరసనలు ప్రారంభించారు. అయితే, అస్సాద్ ప్రభుత్వం ఈ నిరసనలను క్రూరంగా అణచివేయడంతో, అవి సాయుధ తిరుగుబాటుగా మారాయి. అస్సాద్ కుటుంబం ఐదు దశాబ్దాలకు పైగా సిరియాను పాలించింది. తండ్రి హాఫీజ్ అల్‌అస్సాద్ తర్వాత కుమారుడు బషర్ అల్ అస్సాద్ అధికారంలోకి వచ్చారు. వీరి పాలనలో ప్రజలకు కనీస స్వాతంత్రం, మానవ హక్కులు నిరాకరించబడ్డాయి. ఆర్థిక సంక్షోభం యుద్ధానికి ముందు కూడా సిరియా ఆర్థిక వ్యవస్థ బలహీనంగానే ఉంది. యుద్ధం ప్రారంభమయ్యాక అది మరింత దిగజారింది. నిరుద్యోగం పెరిగింది, వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. సిరియాలో సున్నీ ముస్లింలు అధిక సంఖ్యలో ఉండగా, అస్సాద్ కుటుంబం షియా ఇస్లాంలో భాగమైన అలవైట్ వర్గానికి చెందింది. ఈ మతపరమైన విభేదాలు కూడా యుద్ధానికి ఆజ్యం పోశాయి. సిరియా అంతర్యుద్ధం క్రమంగా అంతర్జాతీయ సమస్యగా మారింది. వివిధ దేశాలు తమ ప్రయోజనాల కోసం ఈ యుద్ధంలో జోక్యం చేసుకున్నాయి. టర్కీ, పశ్చిమ దేశాల మద్దతు రష్యా మరియు ఇరాన్ అస్సాద్ ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇచ్చాయి. రష్యా వైమానిక దాడులతో అస్సాద్ బలగాలకు అండగా నిలిచింది. తిరుగుబాటు దళాలకు టర్కీ, అమెరికా మరియు కొన్ని పశ్చిమ దేశాలు మద్దతు ఇచ్చాయి. టర్కీ ముఖ్యంగా హయత్ తహ్రీర్ అల్‌షామ్ వంటి తిరుగుబాటు గ్రూపులకు ఆయుధాలు, సైన్యాన్ని అందించింది. ఉగ్రవాద సంస్థల ఆవిర్భావం: యుద్ధం మధ్య ఇస్లామిక్ స్టేట్ వంటి ఉగ్రవాద సంస్థలు సిరియాలో పురుడు పోసుకుని, దేశాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టాయి. లక్షలాది మంది ప్రజలు మృతి మానవతా సంక్షోభం: మరణించారు, కోట్లాది మంది తమ నివాసాలను విడిచి శరణార్థులుగా మారారు. ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద శరణార్థి సంక్షోభంగా ఇది నిలిచింది. సిరియా ఆర్థిక వ్యవస్థ దాదాపు కుప్పకూలింది. 90 శాతం మంది ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన



జీవిస్తున్నారు. విద్యుత్, ఆహారం, మందులు వంటి కనీస అవసరాలు కూడా లభించడం లేదు. మౌలిక సదుపాయాల విధ్వంసం: నగరాలు, గ్రామాలు, మౌలిక సదుపాయాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. దేశాన్ని పునర్నిర్మించడానికి వందల బిలియన్ల డాలర్లు అవసరమని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది.

## దేశాన్ని గ్లోబల్ శక్తిగా బిజెపి నిలబెట్టింది: రామచంద్ర రావు

**తెలంగాణలో జూలై15** కోదాడ మేధావుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. అన్ని రంగాల్లో పురోగతిని ఆయన వివరించారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ సూత్రంతో మోదీ ప్రభుత్వం ప్రజల మౌలిక అవసరాలను తీర్చడమే కాకుండా, భారతదేశాన్ని గ్లోబల్ శక్తిగా నిలబెట్టిందని వివరించారు. తెలంగాణలో గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలన పూర్తిగా అవినీతి, అక్రమాల పాలనగా నిలిచిందని, అయితే బీఆర్ఎస్ హయాంలో జరిగిన అనేక అవినీతి కేసులు ఇంకా విచారణలో ముందుకు వెళ్లకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఎద్దేవా చేశారు. ఓట్ల కోసమే ఇచ్చిన దొంగ వాగ్దానాలు కాంగ్రెసు అధికారం లోకి వచ్చిన తరువాత కూడా ఈ కేసులపై విచారణ సరిగా జరగకపోవడం ఈ రెండు పార్టీల మధ్య రహస్య ఒప్పందాన్ని సూచిస్తోందని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు కేవలం ఓట్ల కోసమే ఇచ్చిన దొంగ వాగ్దానాలని విమర్శించారు. ఏడాదిన్నర పాలన గడిచినా గ్యారంటీల అమలులో ఏమాత్రం శ్రద్ధ లేదని, ఒకవైపు హామీలను విస్మరిస్తూ, మరోవైపు రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచుతూ, ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా.. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పిలుపునిచ్చారు. ఈ దిశగా మేధావులు తమ విజ్ఞానం, సామర్థ్యంతో సమాజాన్ని చైతన్యపరిచే



భాధ్యతను భుజాన వేసుకోవాలని పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి రావాలంటే మేధావుల చైతన్యం, సమాజాన్ని ప్రభావితం చేసే శక్తి కీలకమని స్పష్టం చేశారు.

## రవీంద్ర జడేజా తప్పు చేసాడన్న సునీల్ గవాస్కర్



క్రమంగా ఉత్కంఠను పంచుతున్న ఇండియా ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో మూడో టెస్ట్ భారత్ పరాజయంతో ముగిసింది.లార్డ్స్ వేదికగా జూలై 14న ముగిసిన ఈ మ్యాచ్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓడిపోయింది. 193 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడంలో భారత్ విఫలమవ్వడం ఆశ్చర్యాన్ని కలిగించింది. టాపార్డర్ పూర్తిగా తేలిపోవడంతో విజయం భారత్ నుంచి దూరమైంది. ఈ పరాజయంపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా రవీంద్ర జడేజా ఆటతీరు పట్ల ఆయన అభిప్రాయాలను వ్యక్తపరిచారు. జడేజా అద్భుతంగా పోరాడాడు. కానీ కొన్ని కీలకమైన సందర్భాల్లో అతను తీసుకున్న నిర్ణయాలు సమర్థవంతంగా లేకపోవడం వల్ల మ్యాచ్ భారత్ చేతికి చేరలేదు" అని గవాస్కర్ వ్యాఖ్యానించాడు. జడేజా - సాహసోపేత పోరాటం, కానీ వ్యూహాత్మక లోపం: భారత ఇన్నింగ్స్ చివర్లో జడేజా ఒక్కడే ధీరంగా పోరాడుతూ 61 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అయినప్పటికీ, స్పిన్నర్ షోయబ్ బషీర్ బౌలింగ్‌లో స్ట్రైక్ తన వద్దే ఉంచుకోవాల్సిన అవసరం ఉండగా, అతను సిరాజ్‌కి ఇచ్చి తప్పు చేశాడని గవాస్కర్ అన్నారు. సిరాజ్‌ను ప్రొటెక్ట్ చేయాల్సిన బాధ్యత జడేజాపైనే ఉంది. ఆ సమయంలో అతని అనుభవం ఉపయోగపడాలి. బషీర్ వంటి అన్ ఎక్స్‌పీరియెన్స్‌డ్ బౌలర్‌ను ఎదుర్కొని రన్ చేయగలిగే సామర్థ్యం జడేజాకే ఉంది. కానీ అతను సిరాజ్‌ను స్ట్రైక్‌కి పంపడంతో కీలక వికెట్ చేజారింది," అని ఆయన పేర్కొన్నారు.

## 50 రోజుల్లో యుద్ధం ఆపాలని రష్యాకు ట్రంప్ హుకుం

**అమెరికాలో, జూలై15** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యాపై తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు. రష్యా 50 రోజుల్లో ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపేలా ఒప్పందం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఇది సాధ్యం కాకపోతే 100 సుంకాలతో శిక్షిస్తానని హెచ్చరించారు. పుతిన్ రోజు మాటలు, రాత్రి బాంబులు!" - ట్రంప్ నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో సమావేశంలో ట్రంప్ పుతిన్ పై తీవ్ర విమర్శలు చేశారు. పుతిన్ పగలు బాగా మాట్లాడతారు, కానీ రాత్రికి బాంబులు కురిపిస్తారు" అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ప్రపంచ మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో ట్రంప్ ప్రత్యేక దూత భేటీ ట్రంప్ ప్రత్యేక దూతగా లెఫ్టినెంట్ జనరల్ కీత్ కెల్లోగ్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో సమావేశమయ్యారు. గగనతల రక్షణ వ్యవస్థల బలోపేతం, సంయుక్త ఆయుధాల ఉత్పత్తి, అమెరికా సహకారం వంటి అంశాలపై చర్చలు జరిపారు. రష్యాకు సాయం చేస్తే 500 టారిఫ్‌లు రష్యాకు సహకరించే దేశాలపై 500 శాతం దిగుమతి సుంకాలు విధించేలా బిల్లు రూపొందించామని రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహమ్ తెలిపారు. ఉక్రెయిన్‌కు పేట్రియట్ గగనతల రక్షణ వ్యవస్థలు, భారీ ఆయుధాలను పంపించనున్నట్లు తెలిపారు. యుద్ధాలను ఆపేందుకు వాణిజ్యమే నా ఆయుధం!" - ట్రంప్ ట్రంప్ మాట్లాడుతూ,యుద్ధాలు ఆపేందుకు నేను వాణిజ్య ఒప్పందాలను ఉపయోగిస్తా" అని పేర్కొన్నారు. భారత్‌పాక్ ఘర్షణల సందర్భంలో కూడా ఇదే విధంగా వ్యవహరించానని గుర్తు చేశారు. దేశాల మధ్య జరుగుతున్న భీకర యుద్ధాలను ఆపడానికి తాను వాణిజ్యాన్ని వాడుకుంటానని ట్రంప్ అన్నారు. ఇది చాలా గొప్పగా



ఉంటుందంటూ మరోసారి భారత్ పాక్ ఘర్షణల గురించి ప్రస్తావించారు. వివిధ దేశాల మధ్య నెలకొన్న ఘర్షణలను తాను వాణిజ్య ఒప్పందాలతో ముడిపెట్టి ఆపినట్లు పేర్కొన్నారు.

## డబ్ల్యూటీసీ జాబితాలో నాలుగో స్థానానికి భారత్

**లండన్‌లో, జూలై 15** లార్డ్స్ మైదానంలో జరిగిన మూడో టెస్టులో టీమిండియా విజయం అంచుల దగ్గర నిలబడి ఓటమి చవిచూసింది. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా జరిగిన ఈ మ్యాచ్ చివరి వరకు ఉత్కంఠగా సాగింది. చివరికి ఇంగ్లండ్ 22 పరుగుల తేడాతో భారత జట్టును ఓడించి సిరీస్‌లో 21 ఆధిక్యం సాధించింది. ఇంగ్లండ్ ఐదో రోజు భారత్ ముందు 193 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. అయితే భారత బ్యాటింగ్ చతికిలపడి, చివరి సెషన్‌లో 170 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో విజయం చేజారిన టీమిం డియా ఆత్మవిశ్వాసం కోల్పోయింది. విజయంతో ఇంగ్లండ్ ర్యాంకింగ్స్‌లో దూసుకెళ్లింది ఈ గెలుపుతో ఇంగ్లండ్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లింది. మ్యాచ్‌కు ముందు ఇంగ్లండ్ పాయింట్ల శాతం 50గా ఉండగా, ఇప్పుడు అది 66.67కి పెరిగిం ది. అదే సమయంలో భారత్ నాలుగో స్థానానికి పడిపోయింది. భారత్ 33.33 పీసీటీతో నాలు గో స్థానం మూడు టెస్టుల్లో ఒక దాంట్లో మాత్రమే గెలిచిన భారత్‌కు ప్రస్తుతం 33.33 పీసీటీ ఉంది. భారత్ కంటే దిగువన బంగ్లాదేశ్, వెస్టిం డీస్ మాత్రమే ఉన్నాయి. ఈ పరాజయం టీమిం డియా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌పై ప్రభావం చూపింది. ఇంకా మిగిలిన రెండు మ్యాచ్‌లు కీల కం ఈ సిరీస్‌లో ఇంకా రెండు టెస్టులు మిగిలి ఉన్నాయి. సిరీస్ ఫలితంపై మాత్రమే కాదు, డబ్ల్యూటీసీ పట్టికపై కూడా ఈ మ్యాచ్‌లు కీలకం గా మారనున్నాయి. దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక వంటి జట్లు తమ పూర్తి సిరీస్‌లను ఇంకా పూర్తి చేయలేదు కాబట్టి ర్యాంకింగ్స్‌లో ఇంకా మార్పు లు రావొచ్చు.



## రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని మాకైతే తెలియదు

**బాంబే హైకోర్టు, జూలై15** : విచారణ సందర్భంగా పిటిషనర్‌ను ఒక ఆసక్తికర ప్రశ్నతో ఆపశయించించింది. రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని మాకు తెలియదు.. మీకేమైనా తెలుసా? అని కోర్టు అడగడం గమనార్హం. ఈ వ్యాఖ్యలు విచారణలో హాస్యాన్ని రేపాయి. వీర సావర్కర్‌పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఒక వ్యక్తి కోర్టును ఆశ్రయించారు. రాహుల్ గాంధీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ సావర్కర్‌ను బ్రిటిష్ సేవకుడు" అన్నారు. ఆయన బ్రిటిష్ ప్రభుత్వ నుంచి పెన్షన్ తీసుకున్నారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు 2022లో తీవ్ర దుమారం రేపాయి.పిటిషనర్ కోర్టును ఆశ్రయించి, తన పిటిషన్ కాపీని రాహుల్ గాంధీ తప్పనిసరిగా చదవాలని ఆదేశించాల్సిందిగా కోరారు. దీనిపై హైకోర్టు స్పందిస్తూ, ఒక వ్యక్తిని మీ పిటిషన్ చదవమని ఎలా బలవంతం చేస్తారు? అని ప్రశ్నించింది. ఈ వ్యాఖ్య పిటిషనర్ కోణాన్ని ప్రశ్నించేలా మారింది.



## చంద్రబాబులా రెండుగంటలపాటు నిల్చుని మాట్లాడలేరు

**జూలై 15** ఉదయం లేచి నాలుగైదు టాబ్లెట్లు మింగి, పది సంతకాలు చేయగానే చేతులు వణికిపోతున్న వాళ్లు కూడా.. 76 ఏళ్ల చంద్రబాబు వ్యక్తిత్వం, శ్రమపై కామెంట్లు చేయడం నిజంగా హాస్యా స్పదమని హోంమంత్రి వంగలపూడి అనిత ఘాటుగా స్పందించారు. ఇవాళ్టి నాయకుల విమర్శలు మూడో తరగతి స్థాయిలో ఉన్నాయంటూ ఆమె తీవ్రంగా విసుర్లు వెల్లగక్కారు. చంద్రబాబులా రెండు గంటలపాటు నిలబడి, ఒకే అంశంపై ఎదుటివారిని ఉత్తేజపరిచేలా ఎవరైనా మాట్లాడగలరా? అని అనిత చురకలేసారు. రాష్ట్రానికి 15 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా సేవ చేసిన నేతపై చులకనగా మాట్లాడటం సరి కాదని, ఇది ఆరోపణలు కాదు, అవమానం అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు.



